# రాస్ – ఆచార్య రంగా కృషి విజ్ఞాన కేంద్రము
# కరకంబాడి పోస్టు, రేణిగుంట మండలం – 517520
# చిత్తూరు జిల్లా

## రబీలో ప్రొద్దుతిరుగుడు పంట సాగు (ఒక ఎకరాకు)

| | | |
|---|---|---|
| నేలలు: నీరు నిల్వ ఉండని ఇసుక, రేగడి మరియు ఒండ్రునేలలు | | |
| 1 | భూమిని నాలుగైదుసార్లు బాగాదున్ని మెత్తటి దుక్కిని తయారు చేయాలి. | |
| 2 | దుక్కిలో | పశువుల ఎరువు/కంపోస్టు – 3 టన్నులు |
| 3 | ఆఖరి దుక్కిలో | యూరియా – 26 కిలోలు, సూపర్ ఫాస్పేటు – 225 కిలోలు, మ్యూరేట్ ఆఫ్ పొటాష్ – 26 కిలోలు. భూసార పరీక్షా ఫలితాల ఆధారంగా ఎరువులను వాడితే మంచిది. |
| | ప్రతి 3 సంవత్సరాల కొకసారి | జింకు సల్ఫేట్ – 20 కిలోలు |
| 4 | విత్తన మోతాదు | |
| | రకాలు | 2.0 – 2.4 కిలోలు |
| | సంకరాలు (హైబ్రిడ్స్) | 1.6 – 2.0 కిలోలు |
| 5 | విత్తన శుద్ధి | విత్తడానికి 24 గంటల ముందు విత్తనశుద్ధి చేసుకోవాలి. కార్బండెజిమ్ (బావిస్టిన్) – 2 గ్రా. లేదా ట్రైకోడెర్మావిరిడి – 4 గ్రా. కిలో విత్తనానికి కలిపి విత్తు కోవాలి. |
| | బూజుతెగులు నివారణకు | 6గ్రాముల మెటలాక్సిల్ కిలో విత్తనానికి కలిపి విత్తు కోవాలి. |
| 6 | విత్తే సమయం | నవంబరు రెండవ పక్షం నుండి జనవరి మొదటిపక్షం వరకు |
| 7 | విత్తు దూరం | |
| | తేలిక నేలల్లో | వరుసకు వరుసకు మధ్య 45సెం.మీ, వరుసలోని మొక్కల మధ్య 20 సెం.మీ దూరంలో విత్తాలి (ఎకరాకు 44,400 మొక్కలు) |
| | మధ్యస్థ నేలల్లో | వరుసకు వరుసకు మధ్య 45సెం.మీ, వరుసలోని మొక్కల మధ్య 30 సెం.మీ దూరంలో విత్తాలి (ఎకరాకు 29,600 మొక్కలు) |
| | మొక్కలు మొలకెత్తిన 10 – 15 రోజుల తర్వాత కుదురుకు ఆరోగ్యవంతమైన ఒక మొక్కను ఉంచి మిగతావాటిని పెరకాలి. | |
| 8 | రసాయనాలతో కలుపు నివారణ | 800 మి.లీ ఫ్లుక్లోరాలిన్ విత్తనం వేయడానికి ముందు నేలపై పిచికారి చేయాలి, లేదా పెండిమిథాలిన్ 1.0 లీ. విత్తిన మూడు రోజులలోపు నేలపై పిచికారి చేయాలి. |

| | | |
|---|---|---|
| 9 | విత్తిన 15 రోజులకు | విత్తిన 15 రోజుల నుండి రెండు సార్లు కలుపు తీయాలి. |
| 10 | విత్తిన 30 రోజులకు | 13 కిలోల యూరియా వేయాలి |
| 11 | విత్తిన 45 రోజులకు | మరో 13 కిలోల యూరియా వేయాలి |
| 12 | పువ్వు వికసించే దశలో | బొరాన్ సూక్ష్మ ధాతువును 2 గ్రాములు లీటరు నీటికి కలిపి పువ్వులపై 200 లీటర్ల మందు ద్రావణాన్ని పిచికారి చేసినట్లయితే గింజలు ఎక్కువగాను మరియు గట్టిగాను తయారవుతాయి. |
| 13 | నీటి తడులు | తేలిక నేలలకు 4-6, మధ్యస్థ నేలలకు 3-4 తడులు సరిపోతుంది.<br>మొగ్గ తొడుగు దశ,పువ్వు వికసించేదశ,గింజ కట్టు దశ లాంటి కీలక దశల్లో నీటి ఎద్దడి లేకుండా చూడాలి. |
| 14 | పువ్వు రుద్దుట | గింజ కట్టాలంటే తేనెటీగలు ఎక్కువగా వుండాలి.వీటి సంఖ్య తక్కువగా వున్నప్పుడు ఉదయం 8 గంటల నుండి 11 గంటల మధ్య సున్నితమైన గుడ్డతో పువ్వుల మీద వలయాకారంగా రుద్దినట్లయితే గింజ బాగా కట్టుతుంది.<br>తేనెటీగల సంఖ్యను పెంచడానికి పంట చుట్టూ 2-4 వరుసలలో ఆవాలు వేసుకోవాలి. |
| 15 | సస్య రక్షణ చర్యలు | |
| అ | రసం పీల్చుపురుగులు (పచ్చదోమ / పేను) నివారణకు మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. (లేదా) డైమిథోయేట్ (రోగార్) 2 మి.లీ./ ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.<br>తెల్లదోమ నివారణకు ట్రైజోఫాస్ 2.5 మి.లీ. ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. | |
| ఆ | ఆకు ముడత పురుగు నివారణకు క్వినాల్ ఫాస్ 2 మి.లీ./1 లీటరు నీటికి (లేదా) మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ./ 1 లీటరు నీటికి (లేదా) క్లోరోపైరిఫాస్ 2.5 మి.లీ. / 1 లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి | |
| ఇ | పొగాకు లద్దె పురుగు నివారణకు<br>10 కేజిల తౌడు + 10 కేజీల బెల్లం లేక చెరకు మడ్డి + 1 లీ. క్లోరోపైరిఫాస్ లేదా 1 కిలో కార్బరిల్ + 3 లీటర్ల గోరువెచ్చటి నీరు కలిపి వుండలుగా తయారు చేయాలి. ఈ రోజు ఉదయం తయారుచేసిన వుండలను మరుసటి రోజు సాయంత్రం పొలంలో వేయాలి. | |
| ఉ | పక్షుల బెడద: మెరుపు రిబ్బనులను పైరుపైన ఎండ పడేటట్లు ఉత్తర దక్షిణదిశగా కట్టాలి. | |
| 16 | పంటకోత | |
| | ప్రొద్దుతిరుగుడు పువ్వు వెనక భాగం నిమ్మపచ్చరంగుకి మారిన తర్వాత పువ్వులను కోసి వాటిని 2-3 రోజులపాటు ఆరనివ్వాలి. కర్రలతోకొట్టిగానీ, వలిచిగానీ లేక నూర్పిడియంత్రముతోగానీ విత్తనాన్ని వేరుచేసుకోవాలి. గింజలో తేమ 9-10% వచ్చేవరకు ఎండబెట్టాలి. | |

వివరాలకు: శ్రీనివాసులు: 9985424274; బాల హుస్సేన్ రెడ్డి: 9848420373